# ప్రగతిని వివరిస్తూ..
# ఓట్లు అభ్యర్థిస్తూ..

ఉమ్మడి జిల్లాలోని పది నియోజకవర్గాల్లో బీఆర్ఎస్ ప్రచారం జోరుగా సాగుతోంది. గెలుపే ధ్యేయంగా బీఆర్ఎస్ సైన్యం ఊరూరా.. వీధివీధినా పర్యటిస్తున్నది. గడప గడపకూ వెళ్లి పదేళ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం సాధించిన ప్రగతి, ప్రజలకు అందించిన సంక్షేమ పథకాలతోపాటు ఎన్నికల మ్యానిఫెస్టో గురించి వివరిస్తూ ఓట్లు అభ్యర్థిస్తున్నది. నియోజకవర్గాల్లో బరిలో నిలిచిన అభ్యర్థులు సభలు, సమావేశాలు, రోడ్ షోల్లో ప్రసంగిస్తూ ఓటర్లను ప్రసన్నం చేసుకుంటున్నారు. గురువారం ఖమ్మంలో మంత్రి పువ్వాడ, కొత్తగూడెం నియోజకవర్గం లక్ష్మీదేవిపల్లి మండలంలో ఎమ్మెల్యే వనమా, పినపాక నియోజకవర్గం కరకగూడెం మండలంలో ప్రభుత్వ విప్ రేగా, అశ్వారావుపేట నియోజకవర్గం దమ్మపేట మండలంలో ఎమ్మెల్యే మెచ్చా, భద్రాచలం నియోజకవర్గం చర్ల మండలంలో అభ్యర్థి తెల్లం, సత్తుపల్లి నియోజకవర్గం పెనుబల్లి మండలంలో ఎమ్మెల్యే సండ్ర, పాలేరు నియోజకవర్గం నేలకొండపల్లి, తిరుమలాయపాలెం మండలాల్లో ఎమ్మెల్యే కందాళ, ఇల్లెందు నియోజకవర్గం బయ్యారం మండలంలో ఎమ్మెల్యే హరిప్రియ, వైరా నియోజకవర్గం కారేపల్లి మండలంలో అభ్యర్థి మదన్‌లాల్, మధిర నియోజకవర్గం ఎర్రుపాలెం మండలంలో అభ్యర్థి కమల్‌రాజు విస్తృతంగా ప్రచారం చేశారు.

-ఖమ్మం, నవంబర్ 16 (నమస్తే తెలంగాణ ప్రతినిధి)

- నియోజకవర్గాల్లో జోరుగా బీఆర్ఎస్ అభ్యర్థుల ప్రచారం
- సభలు, సమావేశాలు, రోడ్ షోలతో నేతలు బిజీబిజీ
- గడప గడపకూ తిరుగుతూ ఓట్లు అభ్యర్థిస్తున్న శ్రేణులు

## అభిమానం..



పెనుబల్లి మండలం సూరయ్యబంజరలో ప్రచార ర్యాలీలో నేనుసైతం అంటూ సండ్రకు మద్దతు అంటూ కదిలిన దివ్యాంగురాలు



కారేపల్లి మండలంలో ప్రచారం నిర్వహిస్తున్న మదనన్నకు మద్దతుగా నా ఓటు నీకే అన్నా.. అంటున్న దివ్యాంగుడు

## జనహోరు.. ప్రచార జోరు

## 'మెచ్చా'కే మా మద్దతు



బాలరాజుగూడెంలో మెచ్చా సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరి మద్దతు తెలుపుతున్న వివిధ పార్టీల నాయకులు, మహిళలు

## హారతి పడతాం.. అండగా ఉంటాం



లక్ష్మీదేవిపల్లి మండలం ప్రచారంలో ఎమ్మెల్యే వనమాకు హారతి పట్టి స్వాగతం పలుకుతున్న మహిళలు

## వరి కోస్తా.. ఓట్లు పడతా



కరకగూడెం మండలం పోలకమ్మతోగు గ్రామంలో వరి కోత కోస్తూ ఓట్లు అభ్యర్థిస్తున్న పినపాక బీఆర్ఎస్ అభ్యర్థి విప్ రేగా కాంతారావు

## పతి కోసం సతి..



సండ్ర గెలుపు కోసం ఇంటింటి ప్రచారంలో మ్యానిఫెస్టోను వివరిస్తున్న సండ్ర సతీమణి మహాలక్ష్మి

## ఆడుతా.. ప్రతిపక్షాలను ఆటాడిస్తా..



మేకలతండాలో గిరిజనులతో మమేకమై నృత్యం చేస్తున్న కందాళ ఉపేందర్‌రెడ్డి

## అక్కా.. మరోసారి ఆశీర్వదించండి..



నగరంలో ఇంటింటి ప్రచారంలో ఓటు అభ్యర్థిస్తున్న బీఆర్ఎస్ అభ్యర్థి పువ్వాడ అజయ్

## మన మంచి కోరే.. మ్యానిఫెస్టో



బీఆర్ఎస్ మ్యానిఫెస్టోను వివరిస్తూ ఓటు అభ్యర్థిస్తున్న బానోత్ హరిప్రియ

## అజయ్ గెలుపు.. అభివృద్ధికి మలుపు



ఖమ్మం నగరంలో మహిళలను ఓటు అభ్యర్థిస్తున్న మంత్రి అజయ్ సతీమణి

## జయహో.. సండ్ర



ప్రచారంలో జయహో కేసీఆర్.. జై సండ్ర అంటూ మహిళ ఆనందం

## పెద్దయ్యా.. పెద్దకొడుకులా దీవించు..



ఓటు అభ్యర్థిస్తున్న లింగాల కమల్‌రాజు

## అడ్వాన్స్ కంగ్రాట్స్... తెల్లం సార్



ప్రచారంలో తెల్లంకు బొకేతో స్వాగతం పలుకుతున్న యువత